# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)



కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 207 పేజీలు - 08 వెల - 02/- బుధవారం 18 జూన్ 2025




## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

**- యోగా సందేశంలో ప్రధాని మోడీ**

అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 17:యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా,

మిగతావి 2లో




## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

- పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు
- చిత కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు
- డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం
- భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం
- సౌర ఇద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు

అక్షర వేదం/జయశంకర్ భూపాలపల్లి,జూన్ 17: రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

మిగతావి 2లో

## ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్



అక్షర వేదం/హైదరాబాద్, జూన్ 17: ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న లేదా ప్రయాణిస్తున్న తెలంగాణ వాసులు, విద్యార్థులకు సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రెండు దేశాల భారత రాయబార కార్యాలయాల నుంచి అందిన తాజా వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తెలంగాణకు చెందిన ఎవరూ ప్రభావితమైనట్టు సమాచారం లేదు. అయినప్పటికీ, భవిష్యత్ పరిణామాల దృష్ట్యా ముందు జాగ్రత్తగా

మిగతావి 2లో



## మూడెకరాల రైతులకు తొలుత రైతు భరోసా

**- 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల**

## గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

- నేడు ఎంపిలతో ప్రభుత్వం సమావేశం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 17: గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి

మిగతావి 2లో






## బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి

- వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఈ వ్యవహారంలో కెటిఆర్ సిగ్గుతో తలదించుకోవాలి
- జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన మహేశ్ కుమార్



అక్షర వేదం/హైదరాబాద్, జూన్ 17: ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కెసిఆర్, కెటిఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబెట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని

మిగతావి 2లో



## ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్

- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 17: ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు

మిగతావి 2లో

## 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

**- అంతవరకు విశ్రమించేది లేదు - రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత**




## తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా...

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన



# యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.

# ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్

(మొదటి పేజీ తరువాయి)

హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, ఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో, ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదిస్తూ అవసరమైతే తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. సహాయం అవసరమైన వారు ఫోన్ : వందన,పి.ఎస్, రెసిడెంట్ కమిషనర్ 9871999044, జి.రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ 9643723157, జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్ 9910014749, సిహెచ్.చక్రవర్తి, పౌర సంబంధాల అధికారి 9949351270 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

# మూడెకరాల రైతులకు తొలుత రైతు భరోసా

## - 1,551.89 కోట్ల రూపాయలను విడుదల చేశాం: తుమ్మల




**అక్షర వేదం/ఖమ్మం,జూన్ 17:** తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎకరాల వరకు భూమి ఉన్న అన్నదాతలకు రైతు భరోసా నిధులను ప్రభుత్వం జమ చేసింది. మంగళవారం 1,551.89 కోట్ల రూపాయలను విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ రోజు 3 ఎకరాల వరకు భూమిని కలిగి ఉన్న రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని వెల్లడించారు. అయితే, అందుకోసం 1551.89 కోట్ల రూపాయలను విడుదల చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశాం అన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

# గోదావరి-బనకచర్లపై కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

## బిఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే

# కాంగ్రెస్ ఓటమి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్ల ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.




# 42శాతం బిసి రిజర్వేషన్లు సాధిస్తాం

- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌంట్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత

**అక్షర వేదం/మెదక్,జూన్ 17:** బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేందప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

# ఒకేరోజు 600 మంది ఫోన్ల ట్యాప్

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

# ఒకేరోజు ఏడు ఎయిర్ ఇండియా విమానాల రద్దు

**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 17:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా దుర్ఘటన తర్వాత, మంగళవారం ఏకంగా 7 విమానాలను రద్దు చేశారు. రద్దు చేసిన విమానాల్లో 6 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైన్ విమానాలు ఉన్నాయి. ఇటీవల, అహ్మదాబాద్ లో ప్రమాదానికి గురైంది ఈ రకం విమానమే. ముందుగా, సాంకేతిక లోపాల కారణంగా అహ్మదాబాద్ -లండన్, ఢిల్లీ-పారిస్ విమానాలను మంగళవారం రద్దు చేశారు. దీని తర్వాత, లండన్-అమృత్‌సర్, బెంగళూర్-లండన్ విమానాలు కూడా రద్దయ్యాయి. మా ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము మరియు వీలైనంత త్వరగా వారిని వారి గమ్యస్థానానికి చేర్చడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాము. మేము హోటల్ వసతిని అందిస్తున్నాము. ప్రయాణీకులు రద్దు చేసుకుంటే ఉచిత రీషెడ్యూలింగ్‌పై పూర్తి వాపసులను కూడా అందిస్తున్నాము' అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. గత వారం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో 242 మందిలో ఒకరు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. విమానం డాక్టర్స్ హాస్టల్‌పై కుప్పకూలడంతో నేలపై చుట్టుపక్కల ఉన్న 33 మంది వరకు మరణించారు.

# తానెప్పుడూ పార్టీ ఐక్యత కోసమే పనిచేశా...

- తెలంగాణలో అధికారం దక్కాలన్నదే ఆకాంక్ష
- కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై రాజాసింగ్ ప్రకటన

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్ 17:** పార్టీలోని ప్రతి ఒక్కరూ బాగుపడాలి, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలనేది తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజాసింగ్ పునరుద్ఘాటించారు. తానెప్పుడూ వ్యక్తిగత లబ్ది లేదా పదవుల కోసం పని చేయలేదని స్పష్టం చేశారు. తన కృషి ఎప్పుడూ పార్టీని బలోపేతం చేయడం, పార్టీ ఆదర్శాలను అంకితభావంతో పనిచేయడంపైనే తాను దృష్టి పెట్టానని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. పార్టీలో అందరికీ తగిన గౌరవాన్ని ఇస్తూ, ఈ విషయంపై తాను నేరుగా స్పందించాలనుకుంటున్నానని తెలిపారు. తన ఉద్దేశ్యం ఎప్పుడూ సరళంగా, నిష్కల్మషంగా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనను రాజాసింగ్ విడుదల చేశారు. అయితే, తెలంగాణలోని అన్ని 119 నియోజకవర్గాల్లో ఎలా విజయం సాధించడానికి బదులుగా, తనను మాత్రమే లక్ష్యంగా చేసుకొని, తనను విడదీసి, అడ్డంకులు సృష్టిస్తున్నారని.. అయినప్పటికీ తాను పార్టీకి అంకితమైన, నిస్వార్థ సేవ చేశానని రాజాసింగ్ చెప్పారు. పార్టీ కార్యకర్తను ఇబ్బంది పెడితే ఏం లాభమని రాజాసింగ్ ప్రశ్నించారు. తాను ఎప్పుడూ పార్టీకి అనుకూలంగా నిలబడ్డానని గుర్తుచేశారు. ఈ రోజు తాను తన కోసం కాకుండా, పార్టీ ఐక్యతకు, అదే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న లక్షలాది కార్యకర్తల మనోబలాన్ని కాపాడుకోవటం కోసం మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. కిషన్‌రెడ్డి తమకు కొంత సమయం కేటాయించాలని కోరారు. తాను, పార్టీ సహచరులు మీతో వ్యక్తిగతంగా కలిసి, తమ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తామని చెప్పారు. కిషన్‌రెడ్డి ఎక్కడైనా, ఎప్పుడైనా సమావేశం నిర్ణయిస్తే తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పార్టీని విభజించడానికి కాదని, ఐక్యతను తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ నిజమైన లక్ష్యాన్ని మనం మరచిపోకూడదని చెప్పారు. తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అవసరమని అన్నారు. వ్యక్తిగత విభేదాలను విడిచిపెట్టి, ఐక్యంగా పని చేద్దామని రాజాసింగ్ కోరారు.





# పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 17:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా,అయిజ మండలం మేడికొండ గ్రామానికి చెందిన రంగమ్మ,కు,సీఎం,రిలీఫ్ ఫండ్ ద్వారా రూ,12,000 రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందించడం జరిగినది. అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా,అయిజ మండల కేంద్రానికి,చెందిన హరిజన రామక్క,కు,సీఎం,రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.24,000,రూపాయల చెక్కును అందించడం జరిగినది. ఎమ్మెల్యే విజయుడు ఎమ్మెల్యే,తో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# స్పందనకు కృతజ్ఞతలు

### - మున్సిపల్ కమీషనర్,సి.హెచ్. సైదులు




**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 17:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా,అయిజ మున్సిపాలిటీ పరిధి నందు అయిజ మున్సిపాలిటీ కమిషనర్,సి.హెచ్.సైదులు ఆదేశానుసారం మున్సిపాలిటీ సిబ్బందితో,పదో వార్డు దుర్గ నగర్,కాలనీ నందు మురికి నీటి సమస్య నుండి,దోమల బెడద,నుండి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పరిష్కరించడం జరిగింది.దోమలతో చాలా ఇబ్బందికి గురవుతున్న పదో వార్డు దుర్గ నగర్ కాలనీవాసులు కమిషనర్,కు కృతజ్ఞతలు చెప్పారు.తమ సమస్యను కమీషనర్ తొందరగా చర్య తీసుకుని తమ సమస్యలను పరిష్కరించినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# నగరంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ..!





**అక్షరవేదం, గోదావరిఖని: జూన్17:** రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారంమరుగుదొడ్లు పరిశుభ్రం చేయడం, మురుగు నీటి కాలువల పూడిక తొలగింపు పనులతో పాటు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ప్రజా మరుగుదొడ్డి శుభ్ర పరిచారు. లక్ష్మీ నగర్ లో వ్యాపారులకు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన, 23 వ డివిజన్ లో మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించే కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ వెంకటస్వామి పర్యవేక్షించారు. అనంతరం చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ నిషేధం, వీధి కుక్కల కాటు బారినపడకుండా కాపాడుకోవడంపై అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యక్రమం విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలలో సానిటరీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్ పి లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- పాల్గొన్న ఫిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకటరెడ్డి





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి,మేడిపల్లి,జూన్17:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షామీర్ పేట్ లోని ఎస్ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్ నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి తదితరులు కలిసి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లం వెంకటేష్ గౌడ్, నాగిరెడ్డి, సాయి, లోకేష్, బిక్కు మాత్రే తదితరులు పాల్గొన్నారు.

# అమరవాయి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో అన్నప్రాస, అక్షర అభ్యాసం



**అక్షర వేదం/మల్దకల్/గద్వాల జూన్ 17:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని,అమరవాయి గ్రామంలో నేడు అంగన్వాడి సెంటర్లో నూతన శిశువులకు,అక్షరభ్యాసం,పిల్లల తల్లిదండ్రు ల,తోపాటు అంగన్వాడీ టీచర్లు శిశువులకు,నిర్వహించారు.మన అంగన్వాడి సెంటర్,శిశువులకు దేవాలయం,లాంటిది అన్నారు. మరియు అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ నూతన శిశువులను అంగన్వాడి సెంటర్కు అలవడి చేసుకునే బాధ్యత మాపై,100% ఉంటుందని అన్నారు.శిశువులకు ప్రతి సంవత్సరం అక్షర అభ్యాసం జరపాల్సిందే అన్నారు.చిన్న శిశువులను మూర్తిమత్వ భావాలు సృజనాత్మకత అలాగే ఆట పాటతో అలంకరించే విద్యా ప్రమాణాలతో పిల్లలకు నేర్పుతామని వారి తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తూ అన్నప్రాస ద్వారా శిశువులకు బాలింతలకు,కిశోర బాలికలకు, ఆహార పదార్థాలు,పాలు,గుడ్డు, అన్నం,అన్నప్రాస జరుపుతాము అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో పరశురాముడు సూపర్వైజర్ వాసంతి,అంగన్వాడీ టీచర్లు పద్మ,తిమ్మమ్మ,యశోద,హెల్పర్ తీమ్ములమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# అంధుల విద్యార్థిని,విద్యార్థుల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 17:** జోగులాంబ గద్వాల,2025-26 సంవత్సరానికి గాను,తెలంగాణ రాష్ట్ర వికలాంగులు,వయో వృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాధికారిక శాఖ ఆధ్వర్యంలో,నడపబడుతున్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల,కళాశాల మహబూబ్ నగర్ నందు,1వ తరగతి నుండి ఇంటర్ వరకు అంధులైన విద్యార్థిని విద్యార్థుల ప్రవేశాల కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు,ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల,కళాశాల,ప్రిన్సిపల్ రాములు తెలిపారు.ఈ పాఠశాలలో చదువుకొనె అంధులైన విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత వసతి,భోజనం మరియు 4,జతల బట్టలు,ప్రభుత్వం అందజేస్తుందని, అవసరమైన ఇతర అన్ని వసతులు ఉచితంగా కల్పించబడునని ఆయన తెలిపారు.ఇందుకు గాను 6 నుండి 14,సంవత్సరాల వయసు కలిగి 40%అంధత్వం, సర్టిఫికెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు అడ్మిషన్లకు గాను ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ పిల్లలమర్రి రోడ్డు,మహబూబ్ నగర్ నందు స్వయంగా గాని లేదా ఫోన్ నెంబర్ 9618243794 ద్వారా గాని సంప్రదించ వలసిందిగా జిల్లా అధికారులు కోరారు.

# మేజిక్ రాజాకు ఖనిలో ఆత్మీయ సత్కారం..!

**అక్షరవేదం, గోదావరిఖని: జూన్17:** బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను కళాకారులు, కళాసంఘాల ప్రతినిధులు పూలమాలలు, శాలువాలలతో ఘనంగా సన్మానించారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలలో రాజా స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖనిలో గోదావరి కళా సంఘాల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం రాజాకు ఆత్మీయ సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... రాజా పలు కళలలో ప్రావీణ్యం సంపాదించడం, పలు రాష్ట్రాలలో ప్రదర్శనలివ్వడమే కాకుండా.. పలు అవార్డులు, పురస్కారాలు అందుకోవడం అభినందనీయమన్నారు. రాజా కవి, రచయిత, వ్యాఖ్యాత, ఇంద్రజాలికుడు, ధ్వన్యానుకరణ, మూకాభినయ కళాకారుడిగా, వెంట్రిలాక్విస్ట్, నటుడిగా, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో చిరపరిచితులన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బహిరంగ సభలకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం రాజా ప్రతిభకు నిదర్శనమన్నారు. వర్ధమాన కళాకారులకు రాజా మార్గదర్శిగా నిలవాలన్నారు. కళాసంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిరీక్షణ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.చంద్రపాల్, ఇప్టా జాతీయ ఉపాధ్యక్షులు కే.స్వామి, ప్రజానాట్యమండలి, సాంస్కృతిక సారథి, కృషి, శిల్పి, శ్రీలక్ష్మీ నరసింహ, వీరాంజనేయ, స్నేహ, బాలాజీ ఫైన్ ఆర్ట్స్, నటరాజ నృత్య నికేతన్, బిట్ బిట్ డ్యాన్స్ అకాడెమీ, యూ ట్యూబర్స్ అసోసియేషన్, బీసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు దయా నర్సింగ్, కాసిపాక రాజమౌళి, పొన్నం విజయకుమార్ గౌడ్, దేవి లక్ష్మినర్సయ్య, మొగరం రాంశంకర్, గట్టయ్య, మేజిక్ హరి, నాగెల్లి సాంబయ్య, కొండ్ర రాధాకృష్ణ, కోల కృష్ణ, తిప్పబత్తిని అంజయ్య, మేజిక్ శశి, వేముల అశోక్, కుమార్ పటేల్, పులియాల సతీశ్ కుమార్, గుమ్మడి పెద్దులు, నూకల మొండి, నాగుల శ్రీనివాస్, బీర్క లక్ష్మణ్, గొట్టె నాగరాజు, లెల్ల వెంకటేశ్వరరావు, అట్ల జగ్గయ్య, పులిపాక దేవా, గద్దల శశిభూషణ్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొని రాజాను అభినందించారు.



# విద్య పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం

- చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలు



**అక్షర వేదం/అయిజ/అలంపూర్ జూన్ 17:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ మండల బి.జె.పి.మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ,ప్రైవేట్ స్కూళ్లలో కనీసం వసతులు కూడా లేవు,కానీ విద్య పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.అదే విధంగా స్కూల్ బస్సులు పూర్తిగా కండిషన్లో లేని బస్సులను పల్లెలకు పంపుతున్నారు.అదే విధంగా స్కూల్ బస్సులలో పాటలు పెడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ చిన్నారులు బస్సు ఎక్కుతున్నారా,బస్సు దిగుతున్నారా,అని కూడా వారు గమనించడం లేదు.మరి ఇలా అయితే గత సంవత్సరం క్రితం జరిగిన జోగులాంబ జిల్లాలో సమస్య రిపీట్ అయ్యే అవకాశం ఉంది.చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు.కానీ ఎవరు కూడా ఇట్టి సమస్యపై గమనించడం లేదు,కాబట్టి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పై,విద్య అధికారులు చర్యలు తీసుకోవాలి.ప్రైవేట్ పాఠశాలలో బట్టలు అమ్ముతున్నారు.అవి ఇంతకు పాఠశాల,లో బట్టలు అమ్మే క్లాత్ సెంటర్లకు తెలియడం లేదు,కాబట్టి భవిష్యత్తులో పిల్లలకు కావాల్సిన వసతులు విద్యా,హక్కు చట్టం ప్రకారం నియంత్రణలో ఫీజులు పిల్లలకు చదువుతోపాటు ఆట పాటలు వాటికి,సంబంధించిన ప్లేగ్రౌండ్స్,ఉండే విధంగా చూడాలి అదే విధంగా ప్రైవేట్ స్కూల్ బస్సులకు,గ్లాస్ విండోస్ కిటికీల,కు జాలీలు ఉండేటట్టు చూసుకోవాలి.ఇవన్నీ సమస్యలను వెంటనే,జిల్లా విద్య అధికారులు మండల విద్యాధికారులు పరిశీలించి,తగు చర్యలు వాళ్లపై తీసుకోవాలని కోరుతున్నారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ,పెద్ద ఎత్తున ధర్నాలు భవిష్యత్తులో చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు,అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్,వెంకటాపురం మహేష్ మేడికొండ భూత్ అధ్యక్షులు శ్రీరాములు,పరమేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను ఉపయోగించుకోవాలి

- పిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్





**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి,జూన్ 17:** మేడ్చల్ నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,పీర్జాదిగూడ నగరపాలక సంస్థ మాజీ మేయర్ అమర్ సింగ్, ముఖ్య అతిథులుగా విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.మాజీ మేయర్ అమర్ సింగ్ ఈ కార్యక్రమ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ప్రాముఖ్యతను వారు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, మేడ్చల్ బి-బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుడిగే కృష్ణ, యాచారం మహేష్, వివిధ మండలాల ప్రజలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ1లో ముందస్తు యోగా దినోత్సవ వేడుకలు...

- నిత్యం యోగ సాధనతో ఆరోగ్యానికి రక్షణ: జీఎం లలిత్ కుమార్

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్17:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 లోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్ లలో ముందస్తు సాముహిక యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా జీఎం కార్యలయంలో ఉద్యోగులు, అధికారులతో సాముహిక యోగా వేడుకలో జీఎం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని సాధన చేశారు. జీఎం మాట్లడుతూ.. ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక గంట సమయం కెటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధింస్తుందని అన్నారు. యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించినదని సంస్థలో పని చేయుచున్న ఉద్యోగులు వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ చైర్మన్ %డ% మెనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా బహుళ ప్రాచుర్యం పొంది నేడు ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తున్నదని దీనిని అందరు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, సిఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, జీఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఓ హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, జీఎం ఆఫీస్ సిబ్బంది యోగ శిక్షకులు అన్నపూర్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌టిఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ

● ఎన్‌టిఎల్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉమా శంకర్ గుప్తా




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి,మేడిపల్లి, బోడుప్పల్,జూన్ 17:** ఎన్ టీ ఎల్ స్టూడెంట్ ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థు లకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు సామాజిక స్పృహ,సృజనాత్మకత ఆలోచన లు పెంపొడందించే విద్యావిధానం అమ లు చేయాలని ఎన్టీల్ ఫౌండేషన్ అధ్య క్షులు కొంపల్లి ఉమాశంకర్ అన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఉమాశంకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్ టి ఎల్ స్టూడెంట్ ఫౌండేషన్ అధ్యక్షులు ఉమాశంకర్ ని, కొంపల్లి నారాయణ ఫౌండర్ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు సన్మానించారు.

# భక్తులతో కిటకిటలాడుతున్న వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 17:** దేవాదాయ ధర్మాదాయ శాఖ వెల్లుల్ల గ్రామము మెట్ పల్లి మండలం జగిత్యాల జిల్లా ఎల్లమ్మ దేవాలయం లో దేవాదాయ శాఖ ఆధీనంలో నిన్న వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము 72442 వచ్చినది మరియు అమ్మ వారి హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయము10897 మొత్తము ఆ దాయము 83339 మరియు మి శ్రమ వెండి15 గ్రాములు వచ్చినది ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ్,మేత బావయి, మే త జామున, పాల్గొన్నారు మరియు మెట్ పల్లి పోలీస్ శాఖ భక్తులకు ప్ర యాణికులకు ట్రాఫిక్ సమస్య రా కుండా పర్యవేక్షణ చేసినారు. అ మ్మవారికి మొక్కులు చెల్లించుకో వడం కోసం అధిక సంఖ్యలో భక్తు లు పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా దేవాలయ నిర్వాహణ చే యనైనది అని దేవాలయ కార్యని ర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపినారు

# గిరిజన రైతులకు ఇబ్బంది పెడుతున్న వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారిపై జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

● బంజార గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్



**అక్షరవేదం/వనపర్తి :** పెద్దగూడెం తండా , వనపర్తి మండలం , గిరిజన రైతులకు ఇబ్బందికి గురి చేస్తున్నందున వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు చేయడం గురించి మంగళవారం నాడు బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కి కలిసి ఫిర్యాదు చేశారు వారు ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ జాతీయ ఎస్టీ కమిషన్ ఫిర్యాదుకు సానుకూలంగా స్పందించి త్వరలోనే వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారిపై నోటీసులు పంపిస్తామని చెప్పారు. పెద్దగూడెం తండా, వనపర్తి మండలం లో గిరిజన రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారు , వనపర్తి లోని అటవీ భూమికి ఆనుకొని దగ్గరలో ఉన్న గిరిజన రైతుల వ్యవసాయ భూమి దగ్గరికి గిరిజన రైతులను వెళ్ళనీయకుండా ఆపుతూ రైతులపై దాడిలకు దిగుతు ఇబ్బందులు పెడుతు ఇస్తారానుసారంగా వేవరిస్తున్న తీరుపై గతంలో చాలా సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నందుకు గిరిజన రైతులకు ప్రభుత్వాలు పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగింది ఇంకా 58 మందికి గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం దగ్గర పెండింగ్ లోనే ఉన్నది అట్టి పోడు భూముల్లో కూడా గిరిజన రైతులకు రానివ్వకుండా ఫారెస్ట్ ఆఫీసర్ పి రాణి, రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి కలిసి దాదాపు 80 సంవత్సరాల నుండి గిరిజన రైతుల ఆధీనంలో ఉన్న భూములపై గిరిజన రైతులను సాగు చేయకుండా ,వెళ్ళనీయ కుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని గిరిజన మహిళలు అక్కడికి వెళ్తే కూడా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని ఇట్టి విషయంపై 10/03/2025 నాడు రూరల్ ఎస్సై,డిఎస్పి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు అనికావున గిరిజన రైతులకు న్యాయం చేయాలని శివ నాయక్ కోరారు. ఫారెస్టర్ ఆఫీసర్ పి.రాణి పైరేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి పై చర్యలు తీసుకొని ఎస్సి ఎస్సి అట్రాసిటీ కింద కేసు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకొని గిరిజన రైతులకు న్యాయం చేయగలరని శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ కు కోరారు.

# లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్‌కు సన్మానం



**అక్షర వేదం/రాయికల్ జూన్ 17:** రాయికల్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సామాజిక హెల్త్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ పట్టణంతో పాటు చుట్టుపక్కల 24 గ్రామాల్లో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ఇప్పటివరకు సుమారుగా 8000లకు పైగా డయాబెటిక్ పరీక్షలుచేసారని చెప్పారు. ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ను పలువురు అభినందించారు

# మరణించినా.. ఇద్దరికీ చూపునిచ్చిన సతీష్..!



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్17:** గోదావరిఖని ఎల్బీనగర్‌కు చెందిన బొల్లి సతీష్(35) అనే యువకుడు అనారోగ్యంతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. సతీష్ అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబం.. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి సతీష్ నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. నేత్రదానంపై కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అవగాహన కల్పించగా, సతీష్ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో, మంగళవారం మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. దుఃఖంలో కూడా సతీష్ నేత్రాలను దానం చేసి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి ముందుకు వచ్చిన మృతుని తల్లి విజయ, సోదరులు కిషోర్, రమేష్ ను ఎన్ ఎస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్ కార్యదర్శి భీష్మాచారి ప్రచార కార్యదర్శి కే. ఎస్.వాసు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.



# ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవ వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 17:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మం డల కేంద్రంలోని సమావేశ మంది రంలోని అంతర్జాతీయ కరాటే ది నోత్సవాన్ని జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ ఆ ధ్వర్యంలోని కరాటే విద్యార్థులతో ప్రపంచ కరాటే డే నీ ఘనంగా ని ర్వహించారు ఈ సందర్భంగా క రాటే దినోత్సవాన్ని పురస్కరించు కొని విద్యార్థులు కరాటే కరాటే వి న్యాసాలు చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మెట్ పల్లి మండల ఎంఈఓ మేకల చంద్రశేఖర్,ఇబ్రహీంపట్నం మండలం ఎంఈఓ బండారి మధు ల చేతుల మీదుగా కరాటే లోని ఉ త్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థు లు విద్యార్థులు అందరికీ మెడల్స్ వేసి సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కా ర్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు నేపథ్యంలో తమని తా ము కాపాడుకోవడానికి ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు తల్లిదం డ్రులు చిన్ననాటి నుండే కరాటే శి క్షణ ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అవినాష్ శివాని రోహిత్ రోషన్ వి ద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు

# రావికంటి రామయ్య గుప్త సేవలు ఆదర్శప్రాయం



**అక్షర వేదం/మంథని:జూన్ 17:** కవిగా,ఉపాధ్యాయునిగా రావి కంటి రామయ్య గుప్త సమాజానికి అందించిన సేవలు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు.రామయ్య గుప్త 89వ జయంతి సందర్భంగా మంగళవారం రోజున మంథనిలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. రామయ్య గుప్త సామాజిక సమస్యలపై అక్షరాయుధాలు సంధించారని,అవినీతి అక్రమాలను నిర్భీతితో ఎండగట్టారని అన్నారు. ఉపాధ్యాయుడిగా వేలమందిని తీర్చిదిద్దారని కొనియాడారు. వారి స్మారకంగా ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కొండేల మారుతి, రాజమౌళి గౌడ్, బోగోజు శ్రీనివాస్,బత్తుల సత్యనారాయణ,రామడుగు మారుతి,నాగమళ్ల కృష్ణ,రామయ్య గుప్త తనయుడు రావికంటి శ్రీనివాస్ ను గట్టు నాగన్న తదితరులను ఘనంగా సన్మానించారు..

# అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాలు



**అక్షర వేదం/జైపూర్ జూన్ 17:** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఇందారం 4 అంగన్వాడీ కేంద్రం లో సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది.ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత గారు మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ కి పంపించాలి అని పిల్లల తల్లి తండ్రులకు సూచించడం జరిగింది.ప్రీ స్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.అంగన్వాడి కేంద్రం లో ప్రతీ నెల పిల్లల ఎత్తు,బరువు,పెరుగుదల పర్యవేక్షణ చేస్తారని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ స్టామచ్ వెంకటస్వామి,స్వప్న,వి ఓ అధ్యక్షురాలు రాజేశ్వరి,ఏ ఎన్ ఎం కృష్ణవేణి,అంగన్వాడి టీచర్స్ కళ్యాణి,నళిని, పిల్లలు, తల్లి తండ్రులు పాల్గొనడం జరిగింది.



# శ్రీ చైతన్య స్కూల్ బస్ సీజ్: ఎంవిఐ

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్17:** విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రముఖ విద్యాసంస్థలు... విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాల్సిన విద్యా సంస్థలు వారి ప్రాణాలనే ఫణంగా పెట్టి కాసులను దండుకుంటున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదిలా వుండగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గౌతమి నగర్ ఆర్ఎఫ్సిఎల్ లోని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల మరోసారి వివాదంలో చిక్కుకుంది. నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులో విద్యార్థులను అధిక సంఖ్యలో తరలిస్తున్నాని మంగళవారం గోదావరిఖని ఆర్టీఏ అధికారులు బస్సును నిలిపివేసి సీజ్ చేశారు. బస్సులో సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించడం, డ్రైవర్ కు సరైన అనుభవం లేకపోవడం, బస్సు పత్రాల్లో చెల్లింపులు గడువు మించిపోయి నట్లుఅధికారులు గుర్తించారు. అనంతరం బస్సును సీజ్ చేశారు.

# భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్‌గా మాచర్ల ప్రకాష్ నియామకం



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 17:** నేడు హైదరాబాదు,లో భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్,ని మాచర్ల ప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాచర్ల ప్రకాష్,ని భీమ్ ఆర్మీ,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జిగా నియామక పత్రం అందజేసి నియమించారు.ఈ సందర్భంగా భీమ్ ఆర్మీని,విస్తృత పరిచి,బలోపేతానికి కృషి చేయాలని,మాచర్ల ప్రకాష్,ని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం బహుజన వాదం కోసం పనిచేయాలని తెలియజేశారు.భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్, నాయకత్వాన్ని బలపరచాలని తెలిపారు.

# క్రీడాకారులను ప్రోత్సాహపరచాలి

- గెలుపొందిన టీంకు రెండవ బహుమతిని అందజేస డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి




**అక్షర వేదం/వనపర్తి:**వనపర్తి పట్టణ కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మూడు రోజులుగా వనపర్తి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. మంగళవారం జరిగిన ఫైనల్ లో వనపర్తి లేవన్ టీం మొదటి విజేతగా రెండో విజేతగా జడ్చర్ల టీం గెలుపొందిన జట్లను ఉత్సాహ పరిచేందుకు రెండో బహుమతి స్పాన్సర్ వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి 20,000/- రూపాయలు నగదును, బహుమతిని స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లేల ప్రవీణ్ రెడ్డి, వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## పోయిన ఫోనును బాధితునికి అప్పజెప్పిన జైపూర్ ఎస్ఐ

**అక్షర వేదం/జైపూర్ జూన్ 17:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోనిబానోతు సురేష్ టీజీబీ బ్యాంక్ ఉద్యోగి ఇందారం తన ఫోన్ ను జూన్ 5 పోయినది అని 13 వ తేదీన పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వగా జైపూర్ పోలీస్ వారు సి ఈ ఐ ర్ పోర్టల్ నందు కంప్లైంట్ నమోదు చేసుకుని ట్రేస్ చేసి జూన్ 17 వ తేదీన బాధితుని ఫోన్ ను పోలీస్ స్టేషన్ లో జైపూర్ ఎస్ ఐ రామలక్ష్మి బాధితునికి ఫోను అప్పజెప్పడం జరిగినది.

## మృతురాలికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**అక్షర వేదం/వనపర్తి :** పెబ్బేరుమండలం రంగాపురం గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య వారి తల్లి కీ" శే.కావలి నాగమ్మ అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్నికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములు పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెద్దింటి వెంకటేష్,రాజశేఖర్ మాజీ సర్పంచ్ గట్టు యాదవ్, దేవేందర్ రెడ్డి, మూర్తి గొల్ల రాముడు, ఎస్ కృష్ణ, ఎస్.చంద్రాయుడు, అనిల్ వసంతరావు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన మంత్రి వివేక్ కుటుంబ సభ్యులు



**అక్షర వేదం/చెన్నూర్ జూన్ 17:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కార్మిక, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కుటుంబ సమేతంగా కలిశారు. వివేక్ శాలువాతో సీఎంను సన్మానించి తనను మంత్రివర్గంలోకి తీసుకోవడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ దంపతులను కూడా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు



**అక్షర వేదం/జగిత్యాల:** జగిత్యాల జిల్లా కేంద్రమైనా జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహాసభకు హాజరుకావాలని మంగళవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందచేశారు. టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా తాజా మాజీ అధ్యక్షులు జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవరాజ్, సమన్వయ కమిటీ సభ్యులు ఆర్. శ్రీనివాస్, రాగం రమేశ్, మేనేని రవీందర్ రావు,యం శ్రీనివాసరావులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## డీఈవో కార్యాలయంలో విద్యాశాఖ ఆర్జెడికి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 17:** జోగులాంబ గద్వాల జిల్లా జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్,పాఠశాలలో ఉచిత విద్యను అందించే విదంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యానికి సర్క్యులర్ జారీ చేయాలని,డీ.ఈ.వో కార్యాలయంలో విజయలక్ష్మీ,ఆర్జెడి హైదరాబాద్‌కి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు.సాను కూలంగా స్పందించిన విజయలక్ష్మీ ఆర్జెడి జర్నలిస్ట్ పిల్లలకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జర్నలిస్ట్ పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా ప్రవేట్ పాఠశాల యజమాన్యానికి సర్క్యులర్ జారీ చేసే విధంగా డి.ఈ.ఓ కు ఆదేశాలిస్తామని స్పష్టం చేశారు.అన్ని పాఠశాలలు ఈ ఆదేశాలు పాటించాల న్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్ట్ పిల్లల విద్యపై సానుకూలంగా స్పందించిన విజయ లక్ష్మీ ఆర్జెడికీ ధన్యవాదములు తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ వెంకటేష్ గౌడ్ విజయ్ హరిప్రసాద్ గౌడ్,నాగరాజు,కిరణ్ వెంకటేశ్వర రెడ్డి,గోకారి,రాఘవ గౌడ్,గోకారి మల్లికార్జున గౌడ్,సుదర్శన్ గౌడ్,ఈరన్నగౌడ్,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం



**అక్షర వేదం/మంథని:జూన్ 17:** గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు.సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ఈ క్రమంలో గ్రామాల్లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు.ముఖ్యంగా గత 17నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విదానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు.గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు నిర్దేశం చేశారు.అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రస్థానం బుక్‌ను ఆయన ఆవిష్కరించి కార్యకర్తలు నాయకులకు అందజేశారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి..!


**● ఇందిరా పార్క్ వద్ద ప్రజాసంఘాల మహా ధర్నా..!**



**అక్షరవేదం, గోదావరిఖని: జూన్17:** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, డాక్టర్ హరగోపాల్, రిటైర్డ్ న్యాయమూర్తి చంద్రకుమార్, సినీ స్టార్ నారాయణమూర్తి, సిపిఐ, సిపిఎం అగ్ర నాయకులు, ఇతర పక్ష నేతలు, కాంగ్రెస్ పార్టీ మల్లు రవి, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రావణ్ పాల్గొని మాట్లాడుతూ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని భారత దేశంలో ప్రజలను, ఆదివాసి అడవి బిడ్డలను కాపాడుకోవాలని, ప్రజల గొంతులు వినిపించే విధంగా ప్రజాపాలన కొనసాగాలి అన్నారు. పాలకులు ప్రజలను చంపే ఆనవాయితీకి స్వస్తి చెప్పి శాంతి చర్చలకు ముందుకు రావాలని ప్రజల హక్కులకు భంగం వాటిల్లకుండా వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్చలకు ముందుకు వచ్చి ప్రభుత్వాలు ప్రజలను కాపాడుకోవాలని సూచించారు. ఈ మహాధర్నాకు వివిధ జిల్లాల నుండి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఐఎఫ్టియు రాష్ట్ర కేంద్ర నాయకులు, ఎస్ వెంకటేశ్వరరావు, టి శ్రీనివాస్, ఐ కృష్ణ, సింగరేణి ప్రాంతం నుండి జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు ఈ నరేష్, సీతారామయ్య, ఐ రాజయ్య, హక్కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సుని నిర్వహిస్తున్నారా..? భూకబ్జాదారుల సదస్సుని నిర్వహిస్తున్నారా...?

**● మందమరి మండలంలోని తాహసిల్దార్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న అధికారులు**



**అక్షర వేదం/ మందమర్రి జూన్ 17:** మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలంలోని ఒక గ్రామానికి చెందిన రైతు తన భూమి సమస్యపై మందమరి మండలంలోని ఒక గ్రామ శివారులో భూమీ ఉన్నది. రైతు ఈరోజు భూ భారతి రెవెన్యూ సదస్సులో తన భూమి సమస్య మీద దరఖాస్తు పెట్టుకుంటే అక్కడ విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తాసిల్దార్ సంతోస్ ఆ రిసిప్ట్ మీద స్టాంపు వేయలేదు. సంతకం పెట్టలేదు.ఆ బాధితుడు తన గోడును మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి చెప్పుకుంటున్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ స్పందించి మందమర్రి మండలంలోని భు భారతి రెవెన్యూ సదస్సులో విధులు నిర్వహిస్తున్న అధికారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కొన్ని గ్రామాలకు చెందిన రైతులు డిమాండ్ చేస్తున్నారు ఈ విషయం మీద మంచిర్యాల జిల్లా కలెక్టర్ స్పందించకపోతే ఈ విషయాన్ని త్వరలో హైదరాబాద్ తెలంగాణ భూ పరిపాలన ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న అధికారుల దృష్టికి తీసుకుపోతమని అంటున్న రైతులు

## ముద్గర్ అఖాడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముద్గర్ ఈవెంట్స్

**● ముద్గర్ కార్యక్రమంలోని విన్యాసాలను ప్రదర్శించిన నాయక్ బుడోకాన్ కరాటే అకాడెమీ విద్యార్థులు**



**హైదరాబాద్, జూన్ 17 (అక్షర వేదం) :** శ్రీ లక్ష్మణేశ్వర కల్యాణ మండపం, శివ గంగా నగర్ చతినకలో ముద్గర్ అఖాడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముద్గర్ ఈవెంట్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు ధమోధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రాజు యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో నాయక్ బుడోకాన్ కరాటే అకాడెమీ విద్యార్థుల పాల్గొని ఈ ముద్గర్ కార్యక్రమం లోని విన్యాసాలను, వాటి ప్రత్యేకత గురుంచి సింగ్ నగర్ ఫౌండేషన్ బందు, రవికాంత్ బోండా ఈ ముద్గర్ ప్రత్యేకత, దాని గొప్పతనం, ముద్గ సాధన చేయడం వల్ల మనిషిలో ఎన్నో మార్పులు వచ్చి చాలా ఆరోగ్యంగా ఉండడం కోసం ఉపయోగ పడుతుందని, ఈ విద్య చాలా పురాతనమైనదని అన్నారు. విద్యాలయాలు నేటి తరం వాళ్లకి అందించాలన్నారు. ఆరోగ్యం కోసం అందరికి నేర్పించాలని కోరారు. ఈ ఈవెంట్ లో నాయక్ బుడోకాన్ కరాటే అకాడమీ అధ్యక్షుడు, పి.గణేష్ నాయక్, కోచ్‌లు కె.రవీంధర్, ఎం.వాసీ దేవ్, రాహుల్, రాజు, తరుణ్, స్నేహ పాల్గొన్నారు. ఈ ముద్గర్ విద్యను కరాటేలో కూడా అమలు చేసి విద్యార్థులకు అందిస్తామని గణేష్ నాయక్ తెలియజేసారు. ఈ ఈవెంట్‌లో పాల్గొన్నవారికి ముద్గర్ అందజేసి అభినందించారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

**● గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి ● మల్లాపూర్ ,రాయికల్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**అక్షర వేదం/జగిత్యాల జూన్ 17:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా మల్లా పూర్, రాయికల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పో లీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, న మోదైన కేసుల వివరాలు,స్టేషన్ రి కార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యా ప్తు విషయంలో అలసత్వం వహిం చవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటు వంటి జాప్యం చేయకుండా బాధి తుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచిం చారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థ లానికి చేరుకొని సమస్య పరిష్కా రానికి చర్యలు చేపట్టాలన్నారు. వి జిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రా మాలను తరుచూ సందర్శించాల న్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పె ట్టాలన్నారు, ప్రజలతో సత్సంబం ధాలను మెరుగుపరచుకుంటూ ప్ర జలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీ సుకురావాలనిసూచించారు.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యు వకులను మోసం చేసే వారి పట్ల క ఠినంగా వ్యవహరించాలని సూచిం చారు. అనంతరం సిబ్బంది తో మా ట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా ప రిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్ర తి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సిబ్బంది అందరి కృషి చే యాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా వి ధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉం టాయని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టె క్నాలజీ ఉపయోగిస్తున్న దాని గు రించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమై నా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఎస్పి వెంట ఎస్.ఐ లు రాజు ,సుదీర్ రా వు మరియు సిబ్బంది ఉన్నారు

## అంగన్వాడి బడి బాటలో అన్నప్రాసన్న అక్షరాభ్యాసం

**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 17 :** మండలం యామాన్ పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగ అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలిపారు. అంగన్వాడి సెంటర్లో అభ్యసన మూలాలు అమర్చడం మరియు సామాగ్రిని అమరచడం పిల్లలకు స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించేలా సెంటర్లను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఫ్రీ స్కూల్ కిట్టు మరియు వర్క్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందన్నారు. అంగన్ కేంద్రంలో సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రత్నం భద్రమ్మ, కుమ్మరి భాగ్య, అంగన్వాడి బడిబాటలో అన్నప్రాసన్న, అక్షరాభ్యాస, కార్యక్రమాలు పాల్గొన్నారు.



# జిల్లా విద్యాశాఖ అధికారి,పై మండల విద్యాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

**• ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న,ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం,పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**



**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి/జూన్ 17:** నడిగడ్డలో సీడ్ పత్తి,మాఫియా ఎలా తయారు అయ్యిందో,ప్రవేట్ పాఠశాలలు యాజమాన్యం మాఫియా తయారైంది. బీ.ఆర్.ఎస్వి,యు.ఎస్.ఏఫ్.ఐ. పిడిఎస్యు,నడిగడ్డ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో,ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు విజయలక్ష్మి,ఆర్.జే. డీ.హైదరాబాద్,కి నేడు గద్వాల,డి.ఈ.ఓ.కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇష్టం వచ్చినట్లు పుస్తకాలు అమ్ముకోవడం జరుగుతుంది.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాల విద్యార్థులను చదువు పేరుతో బుక్ స్టాల్ పేరుతో బేర,సారాలు,నడుపుతున్నారు పలు పాఠశాలల వారికి అనుకూలమైన బుక్ స్టాల్,లో మాత్రమే తీసుకోవాలని విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకుని వస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద మరియు మధ్య తరగతికి చెందిన విద్యార్థులకు ఫీజులో 25,శాతం రాయితీ ఇవ్వాలని నిబంధనలు పాటించకుండా విద్యార్థులును,మోసం చేస్తున్నారు. ప్రవేటు పాఠశాలల యాజమాన్యాల,పై చర్యలు తీసుకోవాలని కోరడంతో తక్షణమే విచారణ ప్రారంభించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి అని తెలియజేశారు.గుర్తింపు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్,ను రద్దు చేయాలి.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చల విడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనీ గద్వాల జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు విచ్చల విడిగా విద్యార్థుల దగ్గర నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారు.ప్రభుత్వం ఇచ్చిన అనేక జీవోలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి.అనేక సార్లు గద్వాల జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.గద్వాల జిల్లాలో కొన్ని గుర్తింపు లేకుండా పాఠశాలలు నడుపుతు అడ్మిషన్లు చేస్తున్నారు. యూకేజీ,కి 36,వేల నుండి 50వేలు వరకు తీసుకోవడం జరుగుతుంది. నిబంధనలు పక్కన పెట్టి బుక్స్, యూనిఫామ్,పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు లక్షలాది రూపాయలను ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు,దానికి తగినట్లుగా సదు పాయాలు కల్పించడం లేదు.అధిక ఫీజులు వసూలు చేస్తూ,కనీస సదు పాయాలు కల్పించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల,పై చర్యలు తీసుకోవాలని,వాటిపై తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం.అని విద్యార్థి సంఘాల నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి గద్వాల అధ్యక్షుడు మాజ్,యు.ఎస్.ఏఫ్.ఐ.రాష్ట్ర కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి పిడిఎస్యు నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అకేపోగు రాజు కుమార్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**• లేదంటే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాన్ని చేప డతాం • ఈనెల 18న బీసీ రిజర్వేషన్ సాధన కోసం మహాధర్నా • బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ**



**అక్షర వేదం/జగిత్యాల జూన్ 17:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత క ల్పిస్తూ,జీవో జారీ చేశాకే స్థానిక ఎ న్నికలు నిర్వహించాలని బీసీ సం క్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ము సి పట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వా న్ని కోరారు.అసెంబ్లీలో బీసీ రిజర్వే షన్ ను ఆమోదింప చేయడం హర్షి నియమే కానీ ఈ బిల్లును కేంద్ర ప్ర భుత్వం ఆమోదింప చేయకపోవ డంలో రాష్ట్ర ప్రభుత్వం చూసి చూ డనట్లుగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు తలెత్తుతు న్నాయన్నారు.బీసీ రిజర్వేషన్ బి ల్లును కేంద్ర ప్రభుత్వం పై నెట్టేసి, బీసీలకు మొండి 'చేయి ' చూపిం చి, స్థానిక ఎన్నికలు నిర్వహించాల ని కాంగ్రెస్ ప్రభుత్వం సరికాదని పే ర్కొన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభు త్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీ సుకోవచ్చు బీసీ రిజర్వేషన్ బి ల్లును ఆమోదింపజేసి, ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చే యాలని,లేదంటే స్థానిక ఎన్నికల ను నిలిపివేయాలని ఆయన వెల్ల డించారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీ బి ల్లు చట్టబద్ధత కోసం యుద్ధ ప్రా తిపదికన కేంద్రంపై ఒత్తిడి తీసు కురావాలని, కేంద్రం కూడా సాను కూలంగా స్పందించి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టా లని కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన కోసం ఈ నెల 18న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వ ర్యంలో మహా ధర్నా చేపట్టనున్న ట్లు, బీసీ సంక్షేమ సంఘం నాయ కులు, బీసీ కుల సంఘా ల నాయ కులు అధిక సంఖ్యలో పాల్గొని మ హాధర్నను విజయవంతం చేయాలని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల ల క్ష్మీనారాయణ,బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షు డు కొక్కు గంగాధర్, బి.సి యువజ న సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సె క్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మ హిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సం క్షేమ సంఘం ప ట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కా ర్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జి ల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్ ,బిసి యువజన సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సం జయ్ సా మ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సం ఘం నియోజకవర్గ అధ్య క్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, మేరు కుల సంఘం అధ్యక్షుడు రాపర్తి వినోద్, యూ త్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది పేద మధ్యతరగతి ప్రజలకు వరం లాంటిది

**• పేద ప్రజల అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి • ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో ఆస్పత్రి పడిన వారిని ప్రభుత్వం ఆదు కుంటుంది • పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి... • ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వ ప్రజలను ఆదుకుంటుంది • కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 17:** ముఖ్యమంత్రి సహాయ అనేది పేద మధ్య తరగతి ప్రజలకు వరం లాం టిదని పేద ప్రజలకు అండగా ము ఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుం దని అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మ ధ్యతరగతి ప్రజలను తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహా య నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జు వ్వాడి నర్సింగరావు అన్నారు. మె ట్ పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో మెట్ పల్లి పట్టణ మండ లానికి సంబంధించిన 14 లక్షల 4 వేల రూపాయల విలువ గల 36 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృ ద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృ షి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చి కిత్స కోసం ఖర్చైన వైద్య ఖర్చుల ను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుం దని ఇది నిరంతర ప్రక్రియగా కొన సాగుతుందన్నారు.గత ప్రభుత్వం లో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కా వనీ ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు లను త్వరగా లబ్ధిదారులకు అంద జేయడం జరుగుతుందన్నారు. కా వున రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కల్లో ప్రజలంతా ఆలోచన చేసి కాం గ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించా లని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలి స్తే మరింత అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చిన తన వద్దకు నేరుగా వచ్చి సమస్య చెప్పుకుంటే సమస్య పరి ష్కారానికి తప్పకుండా కృషి చేస్తా నన్నారుఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె ట్టి లింగం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లా క్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మ హేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకు ల లింగారెడ్డి, మెట్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేట్టి లక్ష్మణ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ ,నాయకులు నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు



## అమ్మ మాట అంగన్వాడి బాట

**అక్షర వేదం/రాయికల్ జూన్ 17:** రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమము అంగన్వాడి టీచర్ సుజాత నిర్వహించారు అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దివ్య జ్యోతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, కారోబార్ జలంధర్, ఆశా వర్కర్ సుమలత, ఆయమ్మ లక్ష్మి, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన రెవెన్యూ సదస్సులు



**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 17:** మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు విజయవంతంగా కొనసాగాయి, మండల తహసిల్దార్ దండు శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 3-6-2025 నుండి 17-6-2025 వరకు మొత్తం 22 రెవెన్యూ గ్రామాల్లో, విజయవంతంగా రెవెన్యూ సదస్సులు జరిగినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించటం అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండలం మొత్తం 3309 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

## పలుగుల గ్రామ పంచాయతీ పరిధిలో భూభారతి సదస్సు



**అక్షర వేదం/మహాదేవపూర్, జూన్ 17:** మంగళవారం మహాదేవపూర్ మండలంలోని పలుగుల గ్రామపంచాయతీ పరిధిలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఆర్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భూ భారతి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది భార్గవి, బాల్ రెడ్డి, రఘు, శ్యామ్ సంపత్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దరఖాస్తు లు సమర్పించడం జరిగింది.

## ప్రాథమికోన్నత పాఠశాలలో యూనిఫాం పుస్తకాల పంపిణీ



**అక్షర వేదం/మహాముత్తారం, జూన్ 17:** మంగళవారం మహాముత్తారం మండలంలోని ప్రాథకోన్నత పాఠశాల నిమ్మగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మార్వో దండు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుస్తకాలు దుస్తులు, పంపిణీ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని పరిసరాలు శుభ్రంగా, ఉంచుకోవాలని మేను ప్రకారం భోజనం తయారు చేయాలని పలు సూచనలు చేయడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సింగరేణి బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**● మారిన మార్కెట్ పరిస్థితిలకు అనుగుణంగా సింగరేణి ఎదగాలి ● బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలి ● సింగరేణి ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**





**అక్షరవేదం, గోదావరిఖని: జూన్17:** 45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం భూపాలపల్లి లోని సింగరేణి జిఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సిఎం తెలిపారు. గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియా లది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్ పోటీని తట్టుకుని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని తెలిపారు. ప్రపంచంలో క్రిటికల్ మినరల్స్ కు ఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్ ను నియమించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్టు అవుతుందని భట్టి అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాకుండా మానవీయ కోణం కూడా ఉండాలని తెలిపారు. సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించామని, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డైరెక్టర్ ఫా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకే కాదు అర్హులందరికీ ఇవ్వాలి

- **ఇచ్చిన మాట నిలుపుకోవాలి**
- **పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ వేతనాలు చెల్లించాలి**
- **రైతులపై ఫారెస్ట్ శాఖ దౌర్జన్యాలు,బెదిరింపులు నిలిపివెయ్యాలి**
- **సాగుకు అటాంకలు కల్పిస్తే పోరాటమే**





**అక్షర వేదం/మంచిర్యాల జూన్ 17:** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ రోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయు) జిల్లా కమిటీ సమావేశం ఎం జయ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడినా.ఆర్. వెంకట్రాములు ఏఐఏ డబ్ల్యూ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబొప్పని పద్మ, ఏఐఏడబ్ల్యూయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు.ఒక్క వైపు కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం,మరో వైపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి.ఇళ్ళు లేని అర్హులైనా ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో పేదలందరికీ ఇళ్ళు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నది.ఊరికి 5 లేక 10 ఇండ్లు ఇచ్చి చేతులు దులుపుకోడం జరిగింది.ఇదేనా ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు ఇచ్చే విధానం అని ఏ ఐ ఏ డబ్లు యు సంఘం ప్రశ్నిస్తుంది. కేంద్ర బీజేపీ,మోడీ ప్రభుత్వ అండతో ఫారెస్ట్ శాఖ అధికారులు జిల్లాలో తాత ముత్తాతల నుంచి భూములు సాగు చేసుకుంటున్న రైతులను భూములను సాగు చెయ్యనియ్యకుండ బెదిరించడం,అక్రమ కేసులు పెట్టడం,భూములను గుంజుకోవడం జరుగుతుంది.పేదల చేతుల్లో ఉన్న కాస్త భూములను కూడ పేదల చేతుల్లో లేకుండా చేస్తున్నారు. జిల్లాలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు 5 నెలలుగా కూలీ డబ్బులు చెల్లించ లేదు.ప్రభుత్వాలే కూలీలకు వేతనాలు చెల్లించకపోవడం సిగ్గు చేటు.ఈ సమస్యలపై జిల్లాలో భారీ పోరాట కార్యక్రమాలకు పిలుపు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కనికరపు అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం(ఏ ఐ ఏ డబ్ల్యూ యు) భూతం సారంగపాణి రాష్ట్ర నాయకులు,కనికరం అశోక్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి. సంకే రవి అధ్యక్షుడు తెలంగాణ రైతు సంఘం(ఏ ఐ కే స్) మంచిర్యాల జిల్లా కమిటీ.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దాగాం రాజారాం,గందం రాకలింగు,ఎస్ కే అబ్దుల్లా,సిడం సమ్మక్క,ఎల్పుల శంకర్,రాటెంకి వెంకటి,పరమేష్,బాదిరావు,ఆకుల రవి,కావిరి రవి, బొల్లం రాజేశం,మండల నాయకులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**● ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధన పైన అవగాహన కలిగి ఉండాలి**





**అక్షర వేదం/మందమర్రి, జూన్ 17:** మంచిర్యాల జిల్లా మందమర్రి లో ప్రతి ఒక్కరికీ ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉండాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఈరోజు ఉద్ఘాటించారు. మందమర్రి పోలీసులు సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై ఒక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ పోలీసులు నిర్వర్తించే విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మరియు మైనర్ డ్రైవింగ్ వల్ల ఎదురయ్యే నష్టాలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి విద్యార్థుల చేత మామిడి పండ్లను పంపిణీ చేయించారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏఎస్ఐ మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాహన సౌకర్యం కల్పించాలి



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 17:** బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జేసీ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలాలకు భూపాలపల్లి టౌన్ పరిధిలోని బాల బాలికలకు వాహన సౌకర్యాలు కల్పిస్తే నీరు పేదలు అనగారిన కులాలైనటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ కులాలగిరి చెందిన పిల్లలు చదువుకునేటువంటి అవకాశం ఉంటుందని జాయింట్ కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రైవేట్ స్కూల్లో విచ్చలవిడిగా తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు కూలినాటి చేసుకునే నిరుపేద కుటుంబాలకు వాళ్లకు పిల్లలు చదువుకునే కళ నెరవేరకపోగా పైసలు కట్టలేక అనేక రకాల ఇబ్బందులకు గురై ఆ పిల్లలు చదువుకు దూరమై అనేక రకాల వ్యసనాలకు బానిసవుతున్నారు వీటి నుంచి దూరం కావాలంటే ఇప్పుడే స్టార్టింగ్ స్కూలు ప్రారంభ దశలో ఉంది గనుక పిల్లలందరికీ వాహన సౌకర్యం కల్పిస్తే ఖచ్చితంగా స్కూలుకు వస్తారు ప్రభుత్వ స్కూళ్లలో మంచి చదువుకొని గొప్పవాళ్ళు అవుతారు భూపాలపల్లి టౌన్ లో వివిధ కాలనీలకు ప్రభుత్వ స్కూలు తరఫున వాహన సౌకర్యం గనుక కల్పిస్తే ఖచ్చితంగా బడికి రావడానికి సిద్ధంగా ఉన్నారు. కొంతమంది మా దృష్టి కూడా తీసుకురావడం జరిగింది. దీనికి కలెక్టర్ ఎమ్మెల్యే చొరవ తీసుకొని కచ్చితంగా వాహన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తునాం కార్యక్రమం జిల్లా కమిటీ నాయకులు చిట్యాల శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి అధికారుల పాత్రే కీలకం



**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 17:** మంగళవారం ఐడి ఓసీ మందిరంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక గా చేపట్టిన ఇందిర ఇల్లు అర్హులైన నిరుపేదలకు చెందాలని పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపి అనారులను గుర్తించి తొలగించాలని అన్నారు.తొందరపడి తప్పులు చేయొద్దని, రేషన్ కార్డుల జారీ చేసేందుకు విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో క్వాలిటీ, క్వాంటిటీ ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే ఎలాంటి పైరవీలకు అవకాశం లేకుండా 6ఏ కేసు నమోదులు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు గురించి మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యే లు చెప్పినా పైరవీలకు అవకాశం లేకుండా నిరూపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి దరఖాస్తులు ప్రజల నుండి వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న చౌక దుకాణాలు భర్తీ చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో పాడి గేదెల యూనిట్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి,ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జయశంకర్ జిల్లాలో 8.70 కోట్ల విలువైన సబ్ స్టేషన్ శంకుస్థాపన

**అక్షర వేదం/భూపాలపల్లి, జూన్ 17:** జిల్లాలో అతిపెద్ద విద్యుత్ కేంద్ర సబ్ స్టేషన్ ప్రారంభించిన అనంతరం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూకాలేశ్వరం పేరిట గత ప్రభుత్వం రాష్ట్ర సొమ్ము దోపిడీ చేసినట్లు తెలిపారు.అత్యంత ప్రమాదకరం, డిజైన్ కు కట్టిన దానికి పొంతనలేదని ఎన్డిఎస్ఏ చెప్పినట్లు తెలిపారు.రాష్ట్రంలో సంక్షేమాన్ని వెనుకబడనివ్వం, అభివృద్ధిని ఆగనివ్వమని స్పష్టం చేశారు.గతంతో పోలిస్తే ఈ సంవత్సరం 2 వేల మెగావాట్ల విద్యుత్ అదనపు డిమాండ్ వచ్చిన రాష్ట్ర ప్రజల పక్షాన ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,992 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు.కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్ర ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసిన బిఆర్ఎస్ నాయకులు సిగ్గు లేకుండా కాలేశ్వరం బ్రహ్మాండమని చెబుతుంటే జనం నవ్వుకుంటున్నారని అన్నారు. కాళేశ్వరం కుంగిపోతున్న విషయాన్ని ఫోటోలతో బయటపెట్టింది జర్నలిస్టులు, కాళేశ్వరం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో ఉందని ఎన్ డి ఎస్ ఏ నివేదిక ఇచ్చిందని, చూపెట్టిన డిజైన్ కు కట్టిన దానికి పొంతన లేదని స్పష్టం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ఎస్ .ఆర్ .ఎస్. పి. అంగుళమైనా కదిలిందా, శ్రీపాద ఎల్లంపల్లికి ఏమైనా ఇబ్బంది వచ్చిందా? నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయి అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రజల పక్షాన కాదు పాలకుల పక్షాన నిలబడాలని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని, కానీ మేము ప్రతిరోజు 18 గంటల పాటు ప్రజల కోసమే పనిచేస్తున్నామని తెలిపారు.సంక్షేమం, వ్యవసాయం, ఉపాధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దావోస్ లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకొని వచ్చారని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ రాష్ట్రం పోటీ పడుతుందని తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ వితరణ



**అక్షర వేదం/రాయికల్ జూన్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ నందు 2004లో రిటైర్ అయిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దివంగత కాసం మురళి జ్ఞాపకార్థం జన్మదినం రోజున అయిన కుమారుడు కాసం శ్రీనివాస్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సికింద్రాబాద్ ప్యారడైజ్ ఆధ్వర్యంలో కంప్యూటర్ వితరణ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహంగా ఉండడానికి, డిజిటల్ ఇండియాలో భాగంగా విద్య నేర్చుకోవడానికి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించడంలో సహాయకారిగా కంప్యూటర్, ప్రింటర్ అందించడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచిగా చదివి ఉన్నత స్థానంలోకి రావాలని, మాలాగా భవిష్యత్తు రోజులలో ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించేటట్టుగా మీరు కూడా నిలవాలని ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ పారడైజ్ అధ్యక్షులు గణేష్ మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్ కోరారు. పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ , లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సికింద్రాబాద్ ప్యారడైజ్ సెక్రెటరీ చంద్రమోహన్ , కమలాకర్ , కంప్యూటర్ దాత కాసం శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, రవికుమార్, వసంతరావు, లక్ష్మి రతిలాల్ రాజశేఖర్, ఆనంద్, మహేష్, రజిత, రాజన్న, జీవన్ రెడ్డి, వెంకట బాలమురళి, శంకరయ్య, కృష్ణ ప్రసాద్ తదితరులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎనిమిది వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన పంచాయతీ కార్యదర్శి..

**అక్షర వేదం/సంగారెడ్డి జిల్లా, జూన్ 17 :** పట్లోళ్ల నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, బుధేరా గ్రామ పంచాయతీ, మునిపల్లి మండలం, సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకున్న ఘటన.వాటర్ సర్వీసింగ్ సెంటర్ షెడ్‌ను ఏర్పాటు చేయడానికి మరియు ఫిర్యాదుదారుడి ఓపెన్ ప్లాట్‌కు కొత్త ఇంటి నంబర్‌ను కేటాయించడానికి అనుమతి ఇచ్చినందుకు ఫిర్యాదుదారుడి నుండి రూ.లు ఎనిమిది వేల లంచం డిమాండ్ చేసి స్వీకరించినప్పుడు రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు.

# నన్ను ద్వేషించే వారికి కూడా కృతజ్ఞతలు : అనుపమ



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న విమర్శలు, ట్రోల్స్ గురించి తాజాగా మనసు విప్పారు. తనను ద్వేషించిన వారికి సైతం కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మలయాళంలో తాను నటిస్తున్న 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్‌కే) చిత్ర ప్రచారంలో భాగంగా ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ థ్రిల్లర్ చిత్రంలో సురేశ్ గోపి కీలకపాత్ర పోషిస్తున్నారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంతో మలయాళ ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటానని అనుపమ ధీమా వ్యక్తం చేశారు.తెలుగులో 'ప్రేమమ్', 'అ ఆ', 'శతమానం భవతి' వంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకులకు చేరువైనప్పటికీ, కెరీర్ తొలినాళ్లలో తనకు నటన రాదంటూ పలువురు తీవ్రంగా ట్రోల్ చేశారని అనుపమ గుర్తుచేసుకున్నారు. ఆ మాటలు మొదట్లో బాధపెట్టినా, అవే తనలో పట్టుదల పెంచాయని, నటిగా తనను తాను నిరూపించుకోవాలనే కసిని రగిలించాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో కెరీర్‌పరంగా, వ్యక్తిగతంగా అనేక సవాళ్లను ఎదుర్కొన్నట్లు తెలిపారు.అయితే, ఈ విమర్శలే తనను తాను మెరుగుపరుచుకోవడానికి, మంచి కథలను ఎంచుకోవడంలో మరింత జాగ్రత్త వహించడానికి దోహదపడ్డాయని అనుపమ వివరించారు. విమర్శల ఫలితంగా తన ఆలోచనా దృక్పథంలో మార్పు వచ్చిందని, ప్రేక్షకులను మెప్పించే బలమైన కథలను మాత్రమే ఎంచుకోవాలని నిశ్చయించుకున్నానని చెప్పారు. ఈ క్రమంలోనే దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తనపై నమ్మకముంచి 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' (జేవీఎస్‌కే) వంటి అద్భుతమైన చిత్రంలో అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, తనకు మద్దతుగా నిలిచినవారితో పాటు, తనను ద్వేషించిన వారికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, వారి విమర్శలే తనను మరింత దృఢంగా తీర్చిదిద్దాయని అనుపమ వ్యాఖ్యానించారు.





# కర్ణాటకలో థగ్ లైఫ్ విడుదల చేయాల్సిందే..: సుప్రీంకోర్టు

కమల్ హాసన్ నటించిన 'థగ్ లైఫ్' సినిమా కర్ణాటకలో విడుదలకు లైన్ క్లియర్ అయింది. సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఉన్నందున, వివాదాలతో సంబంధం లేకుండా కర్ణాటకలో విడుదల చేయాల్సిందేనని సుప్రీంకోర్టు ఈ రోజు స్పష్టం చేసింది. ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం, 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.కమల్ హాసన్ గతంలో కన్నడ భాషపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ("కన్నడ తమిళం నుండే పుట్టింది") వివాదాస్పదం కావడంతో, 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో విడుదల చేయనీయకుండా కన్నడ సంఘాలు అడ్డుకున్నాయి. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా సినిమాను నిషేధించాలని హెచ్చరించింది. జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు కర్ణాటకలో ప్రదర్శనకు నోచుకోలేదు.ఈ నేపథ్యంలో, సినిమా విడుదలకు భద్రత కల్పించడంలో విఫలమైనందుకు కర్ణాటక ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అనుమతి పొందిన సినిమాను విడుదల చేయాల్సిందే. చట్టబద్ధమైన పాలన ఇదే చెబుతోంది," అని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని కర్ణాటక హైకోర్టు సూచించడాన్ని కూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. "జూన్ 3న హైకోర్టు కమల్ హాసన్‌ను క్షమాపణ చెప్పమని కోరడం సరికాదు," అని పేర్కొంది.తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కన్నడ భాష పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని కమల్ హాసన్ చెబుతున్నప్పటికీ, క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు. ఈ కేసును కర్ణాటక హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు తనకు బదిలీ చేసుకుంది. "రాష్ట్రాన్ని అల్లరి మూకలు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారి నియంత్రణలోకి వెళ్లనివ్వలేం" అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ గత విచారణలో వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

# పూరి - విజయ్ సేతుపతి -సంయుక్త



యంగ్ హీరోయిన్ సంయుక్త మీనన్ వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. 'పాప్‌కార్న్' సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ కేరళ కుట్టి, తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'భీమ్లా నాయక్' చిత్రంతో అడుగుపెట్టింది. ఆ తర్వాత 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి విజయవంతమైన చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న సంయుక్త, ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో బిజీగా ఉంది. ఇప్పటికే తెలుగులో 'అఖండ-2', 'స్వయంభు' వంటి ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న ఈ భామ, తాజాగా మరో క్రేజీ ఆఫర్‌ను అందుకుంది.ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కలయికలో రానున్న ఓ భారీ చిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ బృందం అధికారికంగా వెల్లడించింది. దర్శకుడు పూరీ జగన్నాథ్ స్వయంగా సంయుక్తకు స్వాగతం పలుకుతూ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ ఫొటోను పంచుకున్నారు. "ఆమె అడుగులో దయ, కళ్ళలో ఫైర్ ఉంది" అనే ఆసక్తికరమైన వ్యాఖ్యను ఆ పోస్ట్‌కు జోడించి, సినిమాపై అంచనాలను మరింత పెంచారు.పూరీ జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా కావడంతో ప్రేక్షకులు, సినీ వర్గాల్లో దీనిపై భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ పతాకంపై పూరీ జగన్నాథ్, ఒకప్పటి హీరోయిన్ చార్మీ కౌర్ కలిసి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో సీనియర్ నటి టబు, విలక్షణ నటి రాధికా ఆప్టే కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం. కాగా, ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ, దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# మళ్లీ వస్తున్న 'హనుమాన్ జంక్షన్'



2001లో విడుదలైన హనుమాన్ జంక్షన్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సాధించింది. యాక్షన్, అద్భుతమైన హాస్యం మేళవించిన ఈ సినిమాలో అర్జున్, జగపతి బాబు, వేణు ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రముఖ దర్శకుడు మోహన్ రాజా ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. ఆయన తరువాత తమిళ జయం, తనీ ఒరువన్, గాడ్‌ఫాదర్ వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. లయ, స్నేహ, విజయలక్ష్మి కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో బ్రహ్మానందం, కోవై సరళ, అలీ, ఎల్.బి. శ్రీరామ్, ఎం.ఎస్. నారాయణ,వేణు మాధవ్ వంటి ప్రముఖులు హాస్య పాత్రలతో ప్రేక్షకులను అలరించారు. ఎడిటర్ మోహన్ స్థాపించిన ఎం.ఎల్. మూవీ ఆర్ట్ బ్యానర్‌పై ఎం.వి. లక్ష్మి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఎంగేజింగ్ స్క్రీన్‌ప్లే, ఆకట్టుకునే సంభాషణలు, కామెడీ, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు కల్ట్ స్టేటస్‌ను తీసుకువచ్చాయి. ఇప్పుడు ఈ ఎవర్ గ్రీన్ ఎంటర్‌టైనర్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లో అలరించబోతోంది. హనుమాన్ జంక్షన్ ను జూన్ 28న మళ్లీ థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# యూనిక్ కాన్సెప్ట్‌తో సినిమా ప్రారంభం



%కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ వంటి హిట్లతో హీరో సుహాస్ తనదైన ముద్ర వేశారు. ఆయన కొత్త చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ గోపి అచ్చర దర్శకత్వం వహిస్తున్నారు. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 2గా బి నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్. రైటర్ పద్మభూషణ్ తో ప్రశంసలు అందుకున్న షణ్ముక ప్రశాంత్ ఈ చిత్రానికి కథను అందించారు. ఈ చిత్రం పూజా కార్యక్రమంతో గ్రాండ్ గా ప్రారంభమైంది. చిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకుడు నాగ్ అశ్విన్, హీరో సత్యదేవ్ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు.ముహూర్తం షాట్ కు సత్యదేవ్ కెమెరా స్విచ్చా న్ చేయగా, నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టారు. వంశీ నందిపాటి ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. సుహాస్ ఈ చిత్రంలో హిలేరియస్ క్యారెక్టర్ పోషించనున్నారు. గతంలో ఆయనతో కలిసి నటించిన అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ ఫేం శివాని నగరం ఈ చిత్రంలో హీరోయి న్‌గా నటిస్తున్నారు. నరేష్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల నుంచి ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది.

# పాత పరిచయాలతో మళ్లీ ప్రయత్నాలా?



పూజాహెగ్డే కోలీవుడ్ లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. 'రెట్రో' సినిమాతో అమ్మడు మళ్లీ రీలాంచ్ అయింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. సక్సెస్ తో కంబ్యాక్ అవ్వాలనుకున్న పూజకు అలా షాక్ తగిలింది. ప్రస్తుతం అక్కడే విజయ్ హీరోగా నటిస్తున్న %-%జననాయగన్%-% లో నటిస్తోంది.తాజాగా ఈ సినిమాలో అమ్మడి పోర్షన్ పూర్తయింది. ప్రస్తుతం %-%కాంచన 4%-% లో నటిస్తుంది. ఇది కూడా పూర్తయితే పూజా అక్కడ ఖాళీ అయినట్లే. కొత్త సినిమాలేవి చేతిలో లేవు. సూపర్ స్టార్ రజనీ కాంత్ నటిస్తోన్న కూలీలో స్పెషల్ అప్పియరెన్స్ మాత్రమే ఇస్తుంది. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే టాలీవుడ్ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. పాత పరిచయాల్ని మళ్లీ టచ్ లో పెడు తోందిట. పాత మేనేజర్లకు టచ్ లోకి వెళ్లి యోగక్షేమాలు అడిగి ఇండస్ట్రీ స్థితి గతల గురించి ఆరా తీస్తుందిట. %ూశ్రీంశీ =ముం% - పుష్పరాజ్ గా మహేష్.. నెట్టింట వైరల్ అవుతున్న వీడియో అలాగే కొంత మంది దర్శక, నిర్మాతలకు కూడా టచ్ లో వెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. మరి ఈ పాత పరిచయాలు కొత్త అవకాశాలు తెచ్చి పెడతాయా? లేదా? అన్నది చూడాలి. పూజాహెగ్డే టాలీవుడ్ ను వదిలేసి మూడేళ్ల అవుతుందిఆచార్య తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు. అప్పటికీ కొంత మంది స్టార్స్ తో అవకాశాలు వచ్చినా? వాటిని కాదని బాలీవుడ్ కి వెళ్లింది. కెరీర్ అక్కడే ప్లాన్ చేసుకుని స్థిరపడాలని ప్లాన్ చేసుకుంది. కానీ అమ్మడి ప్లానింగ్ తల్లకిందులైంది. అక్కడ సరైన సక్సెస్ లు పకడపోవడంతో వెంటనే కోలీవుడ్ వైపు టర్న్ తీసుకుంది. లక్కీగా ఆ సయంలో అవ కాశాలు రావడంతో చేతిలో ఈ మాత్రం సినిమాలతోనైనా బిజీగా ఉంది. లేదంటే పూజాహెగ్డే రిటైర్మెంట్ ప్రచారం తెరపైకి వచ్చేది.